సింగరేణి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సత్తుపల్లి, జూన్ 1 : మండలంలోని కిష్టారం ఓసీ ప్రభావిత గ్రామాల్లో మౌలిక సదుపాయాల్లో భాగంగా కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు ఆదేశాల మేరకు శనివారం కిష్టారంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఓసీ పీవో నరసింహారావు శిబిరాన్ని ప్రారంభించగా వైద్యురాలు శిరీష బృందం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రవి, ఎంపీటీసీ సునీత, మాజీసర్పంచ్ రేణుక, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వసతిగృహంలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

వేంసూరు, జూన్ 1 : ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి సంక్షేమ శాఖ వేంసూరు బాలుర వసతిగృహంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతిగృహ సంక్షేమ అధికారి చింతకాయల కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ బాలుర నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వసతిగృహంలో ప్రవేశం కోసం రెండు పాస్‌పోర్టు సైజ్‌ఫొటోలు, కుల, ఆదాయ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9640434140, 9154519478 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ముగిసిన బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

బోనకల్లు, జూన్ 1: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న జీజేసీలో మే 1నుంచి నిర్వహిస్తున్న బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. బాల్‌బ్యాడ్మింటన్ కోచ్ అమరేపు లింగయ్య, సీనియర్ క్రీడాకారులు సీహెచ్ జగదీష్, టీ ఉపేంద్ర, బీ ఉపేంద్ర నిర్వహించారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, జూన్ 1: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున మంగళవాయిదాల నడుమ ఆలయ తలుపులు తెరిచి పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం చేశారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పాలపొంగళ్లు తయారు చేసి స్వామివారికి నివేదించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకుడు బీ శ్రీనివాస్, ముఖ్యఅర్చకులు విజయదేవశర్మ, సుదర్శనశాస్త్రీ, సీనియర్ అసిస్టెంట్ కే విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో ఉద్యమకారుల పాత్ర అమోఘం


ఉద్యమకారులను సన్మానిస్తున్న జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఉన్నం బ్రహ్మయ్య

కూసుమంచి(నేలకొండపల్లి), జూన్ 1: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర అమోఘం వారు చూపిన మార్గంతోనే తెలంగాణ సిద్ధించిందని, ఆ ఉద్యమంలో తన భర్త పాల్గొనటం వల్లే తనకు జడ్పీటీసీగా సీటు ఇచ్చి జడ్పీ వైస్ చైర్మన్‌ను చేశారని జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి అన్నారు. నేలకొండపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన ఉద్యమకారులకు సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, సైదిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

BUSINESS OFFER

★ ఇన్సూరెన్స్ రంగంలో గొప్ప బిజినెస్ అవకాశం మీరు ఖమ్మం, కొత్తగూడెం వారా ? మీరు నిరుద్యోగులా / గృహిణి / రిటైర్డ్‌ఎంప్లాయ్ / వ్యాపార / రియల్‌ఎస్టేట్ / చిట్ / పోస్టల్ ఏజెంట్స్ / డాక్టర్ / చార్టెడ్ అకౌంటెంట్ / టాక్స్ కన్సల్టెంట్ / బ్యూటిషియన్ ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా బిజినెస్ చేయాలని ఆసక్తికలిగి లీడర్ / ఏజెంట్ & పార్టనర్‌గా ఎదగాలని అనుకుంటే ఈ అవకాశం మీ కొరకే. సంప్ర : 7780662996
NTKMM-

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏడీఏ

దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న వైరా ఏడీఏ కరుణశ్రీ

విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

కొణిజర్ల, జూన్ 1 : కొణిజర్లలోని విత్తన దుకాణాలను వైరా ఏడీఏ కరుణశ్రీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిమాండ్ విత్తనాలు, డిమాండ్ లేని విత్తనాలు అని కొందరు అపోహలతో రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని కానీ బీటీ పత్తి విత్తనాలు ఒకే రకమైన జిన్ ఉంటుందన్నారు. రైతులు వారికి నచ్చిన విత్తనాలు కొనుగోలు చేసుకొని మంచి సస్యరక్షణ చర్యలు తీసుకొని మంచి దిగుబడి సాధించాలన్నారు. బిల్లులు పంట సమయం ముగిసే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బాలాజీ ఉన్నారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

వైరాటౌన్, జూన్ 1 : మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారులు, ఏడీఏ టి.కరుణశ్రీ, ఎంఏవో పవన్‌కుమార్ తనిఖీలు నిర్వహించారు. విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లూజు విత్తనాలు, గుడ్డ సంచుల్లో ఉన్న విత్తనాలు కొనవద్దని అన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు దాచుకోవాలన్నారు. బిల్‌లో లాట్ నెంబర్స్, కంపెనీ పేరు, వెరైటీలు మంచిగా వ్రాయాలన్నారు. జీవోటిలు, సోర్స్ సర్టిఫికెట్‌లు భద్రపరచాలన్నారు.

రైతులు జీలుగు విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

మధిర, జూన్ 1: రైతులు కొనుగోలు చేసిన జీలుగు విత్తనాలను భూసారం పెంచేందుకు సద్వినియోగం చేసుకోవాలని మధిర ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం మండలంలోని ఖమ్మంపాడు, చిలుకూరు గ్రామాల్లో సొసైటీ ద్వారా జీలుగు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను కలిసి విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మండల సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆంధ్రాకు చెందిన రైతులు తెలంగాణ ప్రాంతంలో భూములు ఉన్నట్లైతే వారి ఆధార్‌కార్డు, పాస్‌బుక్ జిరాక్స్‌లు అందించి సహకార సంఘాల్లో జీలుగులు పొందవచ్చన్నారు. ఆయన వెంట ఏవో డీఎన్‌కే శ్రీనివాసరావు, క్లస్టర్ ఏఈవో అమృత తదితరులు ఉన్నారు.

జీలుగు ప్యాకెట్లు పరిశీలిస్తున్న ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు

పెనుబల్లి : ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మధిర: సిరిపురంలో కుంకుమపూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో హనుమాన్ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆకుపూజ, హనుమాన్ చాలిసా నిర్వహించారు. భక్తుల సాయంతో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాలు ఏర్పాటు చేశారు. నాయుడుపేట హనుమాన్ ఆలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.
-నమస్తే నెట్‌వర్క్

నేలకొండపల్లి: అన్నదానం చేస్తున్న దాతలు

వేంసూరులో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

కిష్టారంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

వెబ్‌సైట్‌ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, జూన్ 1 : టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర మూడో మహాసభల వెబ్‌సైట్‌ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ, గృహ నిర్మాణ, రెవెన్యూశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ నెల 18, 19, 20వ తేదీల్లో మహాసభలు ఖమ్మంలో జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. జర్నలిస్టు మహాసభలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గస్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టెకోల రాంనారాయణ, ఖమ్మంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు వసం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి తదితరులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రైతుల సమస్యలు పరిష్కరించాలి

తిరుమలాయపాలెం, జూన్ 1: రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ నాయకులు డీటీ నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు అందించాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పంటల బీమా పథకం అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కమ్మకొమటి నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, బానోత్ శంఖర్, చింతలపుడి శ్రీనివాసరావు, తాత హనుమంతరావు, దొడ్డ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ సెమిస్టర్ పరీక్షల కేంద్రం మార్పు

మామిళ్లగూడెం, జూన్ 1 : ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల కౌంటింగ్ ఈ నెల 4వ తేదీన జరుగనున్న నేపథ్యంలో ఈ నెల 3, 4వ తేదీల్లో జరగాల్సిన జేఎన్టీయూ చివరి సంవత్సరం సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని ఖమ్మంరూరల్ మండల పరిధిలో ఉన్న దరిపెల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కి మార్చినట్లు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష రాసే స్వర్ణభారతి ఇంజినీరింగ్ కాలేజ్, ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, బొమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల యజమాన్యాలు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. మిగతా పరీక్షలు యధావిధిగా శ్రీ చైతన్య కాలేజీలోనే జరుగుతాయని పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలి

జిల్లా పంచాయతీ ఉపఅధికారి నాగలక్ష్మి

బొప్పారం నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో నాగలక్ష్మి

చింతకాని, జూన్ 1: పల్లెల్లో అనునిత్యం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని ఇన్‌చార్జి జిల్లా పంచాయతీ ఉప అధికారి నాగలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని బొప్పారం గ్రామంలో పల్లెప్రగతి పనుల్లో భాగంగా డంపింగ్ యార్డు, ఇంకుడు గుంతలు, వైకుంఠధామం, పల్లె పార్కు స్థలాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సీజన్‌లో పల్లెల్లో వర్షపు, మరుగు నీటి నిల్వలేకుండా చేసేందుకు ప్రణాళికలు వేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత హరితహార కార్యక్రమం విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా పకడ్బంధీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. వారానికి రెండురోజులు గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారం గ్రామాల్లో శ్రమదానం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎం శివశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

వైరాటౌన్, జూన్ 1 : దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా కూటమికి మద్దతు ఇచ్చామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. వైరా పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, మచ్చా మణి, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, సంక్రాంతి నర్సయ్య, గుమ్మా నర్సింహారావు, గుడిమెట్ల మోహన్‌రావు, రాచబంటి బత్తిరన్న పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ

కూసుమంచి, జూన్ 1: మండలంలోని నేలపట్ల, మల్లేపల్లి గ్రామాల్లోని చెరువులను ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి శనివారం పరిశీలించారు. చెరువుల నిర్వహణ ఇతర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వానకాలం వచ్చే వరకు చెరువులు, తూములు, కట్టలకు మరమ్మతులు అవసరం పడతాయా అనే విషయాలపై చర్చిం

నేలపట్ల చెరువును పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు, డీఈ రత్నకుమారి

క్రైం కార్నర్

బావిలో పడి యువకుడి మృతి

బోనకల్లు, జూన్ 1: సరదాగా ఈతకు వెళ్లి ఓ యువకుడు బావిలో పడి మృతిచెందిన ఘటన మండలంలోని చిరునోముల రెవెన్యూ పరిధిలో శనివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని వజిలి మండలం ఆర్మియాపాడు గ్రామానికి చెందిన పనకబాక నాగుర్ (19) తెలంగాణ– ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలోని బోర్డర్ చెక్‌పోస్టు వద్ద నూతనంగా నిర్మిస్తున్న మొక్కజొన్నల కొనుగోలు స్టాక్ పాయింట్‌లో మూడు నెలలుగా పనుల పర్యవేక్షణ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. తనతో పాటు పనిచేస్తున్న మరో సూపర్‌వైజర్‌తో వైరా– జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో గల చిరునోముల రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ బావి వద్దకు ఈతకు వెళ్లారు. నాగుర్ తన మరో సూపర్‌వైజర్ బావిలోని నీళ్లలోకి దూకక ముందే 35 అడుగుల లోతులో ఉన్న బావిలోకి దూకాడు. నాగుర్ బావిలో మునుగుతుండగా అతనిని కాపాడేందుకు తోటి సూపర్‌వైజర్ ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్లతో 35 అడుగుల లోతులో ఉన్న యువకుడి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై మధుసూదన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

పెనుబల్లి, జూన్ 1 : పెనుబల్లి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు రేగళ్ల కృష్ణ అనారోగ్యంతో మృతిచెందారు. కృష్ణ మృతదేహాన్ని సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సత్తెనపల్లి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి పంతంగి వెంకటేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేగుముడి అప్పారావు, దేవరకొండ వెంకట్రావు, బాలకృష్ణ, కణతాల వెంకటరమణ, నరేంద్ర ఉన్నారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన డీసీఎం డ్రైవర్ మృతి

సత్తుపల్లి, జూన్ 1 : అదుపు తప్పి డీసీఎం చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్ మృతిచెందిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు వైపు నుంచి తల్లాడ వైపు వస్తున్న డీసీఎం వ్యాన్ అంజనాపురం సమీపంలోని ఇటుక బట్టీల వద్ద తల్లాడ, దేవరపల్లి జాతీయ రహదారిపై అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వరంగల్ జిల్లా స్టేషన్‌ఘన్‌పుర్‌కు చెందిన డ్రైవర్ ఒక్కల శ్రీనివాస్(38) క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై కొండలరావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని జేసీబీ సాయంతో దాదాపు గంటపాటు శ్రమించి క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీశారు. తీవ్ర గాయాలైన శ్రీనివాస్‌ను ప్రైవేటు అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తల్లాడ ఎస్సై తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మధిర, జూన్ 1: మధిర రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం తెల్లవారుజామున రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకున్న. మండలంలోని దెందుకూరు గ్రామానికి చెందిన కొల్లూరు శ్రీను(58) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు మధిర రైల్వే జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ గోపాల్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

వడ దెబ్బకు వ్యక్తి మృతి

కూసుమంచి, జూన్ 1: కూసుమంచి శివాలయంలో 20 సంవత్సరాలుగా తాత్కాలిక స్వీపర్‌గా పని చేస్తున్నయ బొమ్మ దశరథ శనివారం వడదెబ్బకు గురై మృతిచెందాడు. రెండు రోజులుగా ఎండల తీవ్రతకు తట్టుకోలేక ఆనారోగ్యానికి గురికాగా అతనిని స్థానిక ఆసుపత్రిలో వైద్యం చేయించారు. శనివారం ఉదయం పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలో ఆస్పత్రికి తీసుకెళ్తుండగానే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. దశరథ మృతి చెందిన విషయం తెలుసుకున్న తహసీల్దార్ సురేశ్ కుమార్, డాక్టర్ కిశోర్, వైద్య, రెవెన్యూ సిబ్బంది వివరాలు తెలుసుకుని కుటుంబానికి సంతాపం తెలిపారు.

రఘునాథపాలెంలో ఇద్దరు..

రఘునాథపాలెం, జూన్ 1 : తీవ్రమైన ఎండలకు తాళలేక శనివారం ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామానికి చెందిన పోతనబోయిన గురవయ్య(80), పుప్పాల రామయ్య(85) అస్వస్థతకు గురై మృతిచెందారు.

ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడు మృతి

మామిళ్లగూడెం, జూన్ 1 : ద్విచక్రవాహనం ఢీకొని వృద్ధుడు మృతిచెందిన ఘటన ఖమ్మం మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం ఎస్‌హెచ్‌వో సీఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశ్‌నగర్ ప్రాంతానికి చెందిన కోడి కొమరయ్య(65) వ్యవసాయ మార్కెట్‌లో హమాలీగా పని చేస్తున్నాడు. ప్రకాశ్‌నగర్ వద్ద సైకిల్ నడిపించుకుంటూ రోడ్డును దాటుతున్న సమయంలో వెంకటగిరి వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కొమరయ్యను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య సుభద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ముదిగొండ, జూన్ 1: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది. బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం.. ముదిగొండకు చెందిన పొనుకుల సుధాకర్‌కు చెందిన ఆవు మేత కోసం వెళ్లింది. గ్రామంలోని జూనియర్ కళాశాల సమీపంలో ఆవు మృతి చెంది ఉండటాన్ని గమనించి గ్రామస్తులు సుధాకర్‌కు సమాచారం ఇచ్చారు. విద్యుత్ అధికారులు తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటంతోనే ఆవు చనిపోయిందనీ ఆవేదన వ్యక్తం చేశాడు. ఘటనా స్థలానికి విద్యుత్ అధికారులు చేరుకుని నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్లు సుధాకర్ తెలిపాడు.